సంగతేమిటో తెలుసుకోవాలని మనస్సు కొట్టుకుపోతోంది. జరిగిందేమిటి అంటే—విన్న కూడా వాళ్ళిద్దరూ కలిపి చాలాసేపు నడిచారుట. ఒకచోట వేరుశనక్కాయలమ్మేవాడు కనపడ్డాట్ట. అవి తినాలని కోరిక వెలిబుచ్చిందామె. వంద్రగ్రాములకి ఆర్డరిచ్చాడు మనవాడు.

మానసి వానిటీబాగ్ తెరిచి డబ్బు లివ్వబోయింది. వరదాచరణ్. అబ్బెబ్బే మీరివ్వడమేమిటని అడ్డుపెట్టాట్ట. ఆ వేరుపెనక్కాయలు నములుతూ నములూ బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్‌లోకి వచ్చి కూచున్నారు.

పెద్దకథ

# సౌఖ్యం

—శంకర్

అంతవరకూ అతని మూడ్ బాగానే వుందిట. ఆమెకేసి చూస్తూ ఏదో చెప్పుతున్నాడు. పొట్లంలో కాయలన్నీ ఆమె చెంగులోపోసి పొట్లం కాయితం విసిరేస్తోంటే. అది అతను అందుకుని పరధ్యానంగా అటూ,యిటూ తిప్పి చూస్తున్నాట్ట. అకస్మాత్తుగా అతని కంటపడింది, ఆ కాగితంమీద అచ్చయిన కొన్ని మాటలు. దాంతో అతని ముఖం నల్లబడిపోయి మబ్బులు కమ్మేసినట్టయిపోయింది. పోనీ వేరుపెనక్కాయలూ అయిపోయిందాకా నైనా వున్నాడా! అబ్బే అమాంతం లేచి నిలబడ్డాడు. షార్ట్‌కట్ దారిలో ఆమెని బస్‌స్టాండ్‌కి తీసుకుపోయి బస్సెక్కించేశాడు. ఆ ఖాళీ పొట్లం కాగితం జాగ్రత్తగా మడిచి జేబులో పెట్టుకున్నాడు ఇంటికొచ్చి దాన్నితీసి తదేకంగా అధ్యయనం చెయ్యడం మొదలెట్టాడు.

ఇంతగా అతను బెంగపడిపోడం నేనెప్పుడూ చూడలేదు. ఆఫీసు అయిపోగానే అతన్ని పట్టుకున్నాను. ఒంటరిగా ట్రామ్‌గుమ్టీ వేపుకి పోతున్నాడు. కూడా మానసీ సమాద్దార్ లేదు. "ఏమయింది దాదా" అని అడిగాను.

వరద నన్ను కర్జన్ పార్కులో ఒక బెంచీ దగ్గరకి తీసుకెళ్ళి కూచోబెట్టాడు. గాఢదుఃఖంతో అన్నాడు :"నా జీవితంలో విపవం వచ్చేసింది. కాస్తంతలో తప్పిపోయింది మహావిపత్తు. బతికి బయటపడ్డాను."

"విపత్తా? ఏమిటది?"

"విపత్తా? ఇంకా విపత్తేం కావాలి, అదే ఆ మానసి సమాద్దార్."

"నాకేం బోధపడ్డం లేదోయ్ వరదా! మానసికి వేరే బాయ్ ఫ్రెండ్ ఎవరేనా వున్నాడేమిటి? నీకు ఆకాశరామన్న ఉత్తరం ఏమన్నా రాశాడా? అటువంటివి చెవిని పెడతారటయ్యా?"

అబ్బె! అదేం కాదట! ఆమెతో స్నేహం చెయ్యడానికి ముందుకొచ్చిన పురుషుడు మొట్టమొదటి వాడు ఇతనేనట.

"మరైతే?"

గొంతుక భారంగా ఉందతనికి "నువ్వే నన్నీ ప్రేమాయణంలోకి దింపావ్; దీని పరిణామం ఏమిటనుకున్నావ్?"

"ప్రేమకి పరిణామం ఏముంటుందీ? వివాహం మానసీ సమాద్దార్‌కి గోత్ర నాశనం. వాడెవడో అభాజనుడు అన్నాడుగా— వివాహం అంటే ప్రేమకి సమాధి అని."

**అనుమానించడంలో కూడా ఓ సుఖం వుంది. అది ఎంత వరకు? అదృష్టం తిరగబడనంతవరకూ—**

"పరిణామం అను. సమాధి అను. వివాహంతప్ప వేరే దారి లేదంటావ్. అంతేనా?" అని అడిగాడు సీరియస్‌గా.

నాకు చిర్రెత్తుకొచ్చింది. "వరదా! మరిచిపోకు, మనది భారతవర్షం. బెంగాలీ కుటుంబీకుల అమ్మాయి వివాహం వినా ప్రేమించదు, తెలుసా? నిష్కామ ప్రేమ అనీ,వివాహంలేని ప్రేమ- ఇలాటివి మన దేశంలో రావడానికి ఇంకా శతాబ్దాలు తిరిగిపోవాలి" అన్నాను.

జేబులోంచి పాత పొట్లం కాగితం తీసి "ఇది చదువు" అన్నాడు.

కాగితం కొసాని ఇంగ్లీషులో ఎవరో చైనా ఋషిగారి ఉవాచ ఉంది. అది కంఠస్థం అయింది కాబోలు, వరద అది పైకి వల్లిస్తూ చెప్పాడు. "వేలాది సంవత్సరాలకు పూర్వమే చీనా ఋషులు సత్యాన్ని కనుక్కున్నారు. వాళ్ళేమన్నారంటే— 'ఒక్క వారం రోజులు మాత్రం సుఖం కోరుకుంటావా, సుందరి అయిన ఒక కన్యని వివాహం చేసుకో. ఒక మాసం మాత్రం సుఖం కోరుకుంటావా, బలిసిన ఒక పందిని వేటాడి కొట్టు. కాదూ. యావజ్జీవం సుఖం కోరుకుంటావా...." మాంచి కీలకమైన పట్టులో కాగితం కాస్తా చిరిగిపోయింది. ఆఖరి ప్రశ్నకి జవాబు ఈ పొట్లం కాగితంలో లేదు. చింపేసి పొట్లం చేశారు.

ఎంతో శ్రమపడి జాగ్రత్తగా ఆ పొట్లం మడతని నీళ్ళలో తడిపి మడత విప్పాడు వరద. కాని ఆ ఆఖరి లైను మాత్రం కనపడలేదు.

ముఖం ఎండిపోయింది అతనికి. "చీనా ఋషులు మిథ్యావాదులు కారు సుమా" అన్నాడు.

"అలాగని ఎవరన్నారు?" అన్నాను రోషంకొద్దీ.

"కేవలం ఒక వారం రోజుల సుఖం కోసం నన్ను మానసీ సమాద్దార్‌ని పెళ్ళి చేసుకోమనికదూ నువ్వనేది?" కాతర స్వరంతో ప్రశ్నించాడు.

"అబ్బబ్బా! వరదా" అన్నాను. అతన్ని శాంతపరిచే ఉద్దేశంతో ఇంకా ఏదో అనబోయాను.

అతను అంతలోనే అందుకున్నాడు. "నీకు తెలుసు, నేను యావజ్జీవితం



సుఖం కోరుకుంటున్నానని దానికోసంకదా నా అన్వేషణంతా !"

వాదించబోతే కోపంతో రెచ్చిపోయాడు వరదాచరణ్. "నా అదృష్టంకొద్దీ ఆమె నన్ను నిన్న వేరుసెనక్కాయలు కొనమని అడిగింది. ఈ కాగితం దొరికింది. కాని దురదృష్టవశాత్తూ, యావజ్జీవితం సుఖించాలంటే ఏం చెయ్యాలో, ఆ మంత్రం కాస్తా దొరక్కుండా పోయింది. చేతికి అందినట్టే అంది చేయి జారిపోయింది. ఈ రహస్యాన్ని వెతికి తెలుసుకుని తీరాలి."

నన్ను రెక్క పట్టుకుని ఈడ్చుకుపోయాడు బ్రిగేడ్ పెరేడ్ గ్రౌండ్‌లోకి. వేరుసెనక్కాయ లమ్మేవాడిదగ్గరకెళ్ళాం. ఖాళీ పొట్లా లివ్వడానికి వాడు వొప్పుకోలేదు. కాయ లక్కర్లేకండా ఖాళీ పొట్లా లడిగే బాబులుకూడా వుంటారా, అని విస్తుపోయాడు. కాని వరద పట్టుదల

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
(A. J.) SONEPAT-131001.



## "జ్యోతిచిత్ర"

చదివి ఆనందించండి!




# కాయకల్ప చికిత్స

ఈ చికిత్సవలన 3 లేక 4 మాసములలో జుట్టు రాలిపోవుట ఆగిపోయి, దట్టముగా వెంట్రుకలు పెరుగును. అకాలములో నెరసినవెంట్రుకలు నల్లబడును. చత్వారం తొలగిపోయి కండ్లజోడుతో నిమిత్తములేకుండామంచి చూపు వచ్చును. కదలిపోయిన పండ్లు మరల బిగిసిపోవును. తల్లి గర్భమునుండి జన్మించినప్పుడు దేహమునకు ఏ రంగు వున్నదో మరల ఆ రంగువచ్చి సౌందర్యము అభివృద్ధియగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రూ. 4-00లు యం.ఓ. పంపవలయును.

మేనేజరు

శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు,
విశాఖపట్టణము-17.

విజయవాడ కార్టూనిస్టులు నిర్వహించిన మూడవ కార్టూన్ల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కార్టూను.

గట్టిది. రెండు రూపాయలు చేతిలోపెట్టి ఖాళీ పొట్లాలన్నీ తీసేసుకున్నాడు.

ఆ తరవాత ఒక టీ దుకాణంలోకి పోయి కూచున్నాం. దాదాపు గంటన్నర కూచుని కాగితాలన్నీ వెతికి వెతికి చూశాం. ఆ అసంపూర్తి మంత్రం తాలూకు కశ భాగం మాత్రం దొరకలేదు.

మర్నాడు పెద్ద మాగ్నిఫైయింగ్‌గ్లాస్ (భూతద్దం) కొనేశాడు వరద. ఆ పాత కాగితం తీసుకుని షెర్లాక్ హోమ్స్‌లా శోధించడం మొదలెట్టాడు! కనీసం ఆ కాగితం తాలూకు పుస్తకం పేరయినా కనపడుతుందేమో అని. ఆ అచ్చు. ఆ కాగితం చూస్తే ఏదో విదేశీ పుస్తకంలోని దనిపించింది. ఎవరో పాత లైబ్రరీ పుస్తకాలు శేర్ల లెక్కలో అమ్మేసినట్టున్నారు.

మానసీసమాద్దార్‌తో మాటాడ్డం మానేశాడు వరదాచరణ్. అతనిది ఒకటేమాట. కేవలం ఒక వారం రోజుల సుఖంకోసం ఒక అమ్మాయిని ఇంటికి తెచ్చి జీవితాంతం నెత్తిమీదికి తెచ్చుకోలేనంటాడు.

ఎన్నో విధాల ప్రయత్నించాను. అతని మనసు మార్చాలని చెప్పాను. "వరదా! చీనావాళ్ళే కాదు, మన దేశంలో కూడా ఆర్య ఋషులు సత్యాన్వేషణ చేసినవాళ్ళే శృణ్వంతు విశ్వే అమృతస్యపుత్రా. అన్నారంటే జనాన్ని బ్లఫ్ చేసి మభ్యపెట్టాలనేవీ కాదు."

అతని చేతులు పట్టుకున్నాను "మన ఆర్య ఋషులేమన్నారు: 'అపుత్రస్య గతిర్నాస్తి' —పుత్రులు లేకండా చచ్చిపోతే, నేరుగా నరకానికే చేరుకుంటారు. పున్నామ నరకం నించి ఉద్ధరించేవాళ్ళు కాబట్టి పుత్రులు అన్నారు సంతానాన్ని. కాని ఆ పుత్రులు ఎక్కడో ఆకాశం నించి ఊడి పడరోయ్. పుత్రార్థే క్రియతే భార్యా. మరి వివాహం చేసుకోకపోతే భార్య ఎక్కణ్నించి వస్తుంది? అందు చేతను, కేవలం ఒక్క వారం రోజుల సుఖం కోసమే పెళ్ళి అనే మాటెలా వొచ్చిందీ అంట? రమణీరత్నం పాణీగ్రహణం అంటే కేవలం "స్వసుఖమే కాదు, పధ్నాలుగుతరాల పూర్వ పురుషులు తరిస్తారుట" నా బుద్ధి అంతా వినియోగించి నచ్చచెప్పాలని ప్రయత్నించాను.

అబ్బే! మనిషి చలించందే! "హిందువులు మంచి తర్కం తెలిసినవాళ్ళలే" అన్నాడు. "కేవలం వారంరోజుల సుఖం కోసం అంటే ఎవళ్ళూ వివాహం చేసుకోరేమోనని, పున్నామ నరకం అంటూ బూచిని చూపెట్టారు."

ఒక రోజు సాయంత్రం అతన్ని శియాల్దా సేషన్‌కితీసుకువెళ్ళి చూపించాను. "వరదా! అటుచూడు కళ్ళు పెట్టుకుచూడు లక్షలాది డెయిలీ పాసెంజర్లు ఇంటికి చేరుకోడం కోసం ఎలా పరుగులు తీస్తున్నారో చూడు. వీళ్ళంతా కేవలం వారంరోజుల సుఖం మాత్రం అనుభవించినవాళ్ళేనని చెప్పగలవా?"

వరదా అన్నాడు: "చీనా ఋషులకి విరుద్ధంగా మనదేశంలో చాలా ప్రావ

గాంతా జరుగుతోందిలే. అయితే వాళ్ళు అబద్ధీకులనిమాత్రం ఇంతవరకు ఎవ్వరూ అనలేదు."

వరదా చరణ్‌కి యిప్పుడు వొక్కటే ధ్యాస. కాగితం పొట్లంలో జారిపోయిన మంత్రం ముక్కని యెలాగైనా సరే శోధించిపట్టుకోవాలి. యావజ్జీవం సుఖంగా వుండే రహస్యం కనిపెట్టాలి.

ఏషియాటిక్ సొసైటీలోనూ, నేషనల్ లైబ్రరీలోనూ మెంబరుగా చేరాడు. రోజులతరబడి యెంత వెతికినా ఆ మంత్ర భాగం దొరకలేదు. అయినా నిరుత్సాహ పడలేదు. రెట్టింపు పట్టుదలతో రిసెర్చి సాగించాడు.

వరదా చరణ్ విముఖతవల్ల మనసు గాయపడిన మానసీ సమాద్దార్ కొన్నాళ్ళు ముఖం ఎండిపోయి తలదించుకుని కూచునేది. ఆ తరవాత మరో ఆలంబనంకోసం అన్వేషణ సాగించింది. కొద్ది రోజుల్లోనే మళ్ళీ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఒక రోజున పసుపుఅద్దిన శుభలేఖలు అందరికీ పంచిపెట్టింది. ఒక్క వరదా చరణ్‌కి మాత్రం ఆహ్వానం యివ్వలేదు. మిగిలిన వాళ్ళందరినీ విడవకండా స్వయంగా ఆహ్వానించింది.

వరదాచరణ్‌కీ ఇదేం పట్టలేదు. పుస్తకాలూ కాగితాలూ కళ్ళు చిల్లులుపడేలా చదువుకుంటూ యావజ్జీవ సుఖాన్వేషణలో మునిగిపోయాడు. ఇహ మరి అది కనుక్కోలేక మరో దారి పుచ్చుకున్నాడు. వీలైతే చీనా దేశం కూడా వెళ్ళిరావాలనుకున్నాడు.

పాపం, అని ఇప్పటికీ అతనితో నేనే స్నేహంగా వుంటున్నాను అతని ప్రస్తుత మానసికావస్థకి, పరోక్షంగా నేనే కారణం కదా అని అతన్ని అంటిపెట్టుకునే వున్నాను. అతనికి మతిపోయిందనుకున్నారందరూ. నేను మాత్రం అలా అనుకోలేదు. సత్యాన్వేషణకే అంకితమైపోయిన వాళ్ళు మన మోస్తరుగా చలాకీగానూ రికామిగానూ ఎల్లా వుండగలరు?

వరదాచరణ్ ఒక రోజున అన్నాడు: "కలకత్తాలో కూచుని వుంటే చీనా పండితుల్తో వార్తాలాపం ఎలా కుదుర్తుంది?"

"అదేముంది? చీనా టౌన్ వుంది. వాళ్ళ జోళ్ళ షాపుకి వెడితే సరి."

"సరిపోయింది. జోళ్ళు కుట్టుకునే వాళ్ళకి పాండిత్యం ఏముంటుంది?" అని సందేహం వెలిబుచ్చాడు.

"అదేం పర్లేదు. భక్త కబీరు సాలెవాడు."

నెల మొదటి తారీఖుదాకా ఆగవలసొచ్చింది. ఉత్తి చేతుల్తో వెడితే అనుసంధానం కుదరదు. చైనీస్ జోళ్ళ షాపు వాళ్ళతో స్నేహం చెయ్యాలంటే అక్కడివాళ్ళ [illegible] డమే. బెంటింక్ స్ట్రీట్ వెంట లాల్ బజార్ వేపుకి నడక సాగించాం. మా దుకాణానికంటే మా దుకాణానికి అంటూ పీడిస్తున్నారు కుర్రవాళ్ళు. ఓరచూపుగా చూసుకుంటూ పోతున్నాం. వరద ఉద్దేశం ఏమిటంటే, ఏ కొట్లోనైనా కాస్త తల నెరిసిన వాడెవరేనా కనపడతాడేమోనని.

చివరికో దుకాణంలోకి వెళ్ళాం. అక్కడ వందలాది జోళ్ళు గోడలవారగా సీలింగ్‌దాకా వేలాడుతున్నాయి. ఒక ముసలి చీనావాడు దుకాణంలో ఒక మూల కూచుని జోళ్ళు కుడుతున్నాడు. బొత్తిగా చీనాజాతికాని కుర్రాడు ఒకడు వచ్చి వరద పాదం కొలత తీసుకుంటున్నాడు. "అ మూల కూచున్న ఆయన్ని రమ్మను" అన్నాడు వరద.

తియ్యగా నవ్వుతూ వచ్చాడు ముసలివాడు. జోళ్ళు చూపిస్తున్నాడు. మా వరస చూసి రెట్టింపు ధర చెప్పాడు. వరద నా చెవిలో గుసగుస లాడాడు. "మన ప్రస్తుత స్థితిలో బేరం ఆడ్డం బాగుండదనుకుంటాను. జోళ్ళు కొనడం ఏదోవంక కోసమేగా", అన్నాడు

కిసుక్కున నవ్వి రెట్టింపు ధర డబ్బు పెట్టెలో వేసుకున్నాడు ముసలివాడు ఆ తరవాత అసలు సంగతి చైనీజ్ ఇంగ్లీషులో ఎత్తాం. "పెళ్ళిచేసుకుని మీరు సుఖపడ్డది వారంరోజులు మాత్రమేనా", అని అడిగాడు. అతడి సమాధానం – "చియాంగ్ కై షేక్ కలకత్తా వచ్చినప్పుడు తన చిన్న కొడుకు పుట్టాడు: తరవాత చౌఎన్‌లై మన దేశం వచ్చినప్పుడు పెద్ద మనవడు పుట్టాడు–" అని.

[illegible] ముంచుకొచ్చింది: "నే నడిగిందేమిటి, ఇతను చెప్పిన సమాధానం ఏమిటి?"

నేనన్నాను "అది చైనీస్ స్టైల్‌లో బహుశా చిక్కు ప్రశ్నలకి చిక్కు సమాధానాలిచ్చే పద్ధతేమో! ఒక వారం తోటే సుఖం ఆఖరైపోతే, మరి, కొడుకులూ మనుములూ ఎలా పుట్టుకొస్తారూ?"


వరదాచరణ్ అటుతిప్పి యిటుతిప్పి అనేక విధాలుగా ఆ ప్రశ్న వేశాడు. కాని ఫలితం లేదు. చిట్టచివరికి అడిగేశాడు. "యావజ్జీవం పొందే సుఖం ఎక్కడుందంటారు?"

మరి సందేహం సంకోచం లేకండా ఠకీమని చెప్పేశాడు ముసలివాడు: "జోళ్ళ దుకాణంలో – దిస్ షాప్ మై వైఫ్."

తెల్లబోయి లేచి నిలబడ్డాం యిద్దరం. దుకాణంతో తనకి పెళ్ళయిందంటాడేమిటీ ముసలాడు? మరి దుకాణానిక్కూడా కొడుకులూ, మనుమలూ పుట్టుకొచ్చారా? మా దురవస్థ గమనించి షాపులో కుర్రాడు హిందీలో చెప్పాడు: ఈ దుకాణం అసలు యజమాని ఈ ముసలాయన భార్యఅని. అప్పటికి అంతా తేటతెల్లమైపోయింది. ఆ ముసలాడికి యావజ్జీవం ఈ దుకాణంలో జోళ్ళు కుట్టడం మినహా గత్యంతరం లేదు.

గాఢ విచారం అలుముకుంది. వరద అన్నాడు. "అబ్బే అర్థమయిన వాడి దగ్గరకీ వెళ్ళి లాభంలేదు." ఆ ముసలాణ్ణే అడిగాడు! "దగ్గరలో యెవరన్నా చైనీస్ సేజ్ [అంటే విజ్ఞాని] వున్నాడా," అని.

(ఇంకా వుంది)




విజయవాడ కార్టూనిస్టులు నిర్వహించిన మూడవ కార్టూన్ల పోటీలో తృతీయ బహుమతి పొందిన కార్టూను